# విడిదిలోనికి వెడ్డింగ్ Vididhiloniki Wedding Lyrics in Telugu

మూడు వేలిస్తాం మొద్దు పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
భారత్ల్యిరిక్స్.కోమ్
◌మూడు వేలక్కర్లేదు మొద్దు పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌మొద్దు పిల్లతో పాటు ముద్దుటుంగరం ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌మొద్దు పిల్ల అక్కర్లేదు ముద్దుటుంగరం అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

మూడు వేలిస్తాం మొద్దు పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి

◌నాలుగు వేలిస్తాం నల్ల పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌నాలుగు వేలక్కర్లేదు నల్ల పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

నల్ల పిల్లతో పాటు నిమ్మ తోటలు ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌నల్ల పిల్ల అక్కర్లేదు నిమ్మ తోటలఅక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

BHARAT lyrics

◌ఐదు వేలిస్తాం అల్లరి పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఐదు వేలక్కర్లేదు అల్లరి పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

అల్లరి పిల్లతో పాటు అద్దాల మేడ లిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌అల్లరి పిల్ల అక్కర్లేదు అద్దాల మేడ అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌ఆరు వేలిస్తాం అలిగే పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఆరు వేలక్కర్లేదు అలిగే పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌అలిగే పిల్లతో పాటు అరటీ తోటలు ఇస్తాం
రా, వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌అలిగే పిల్ల అక్కర్లేదు అరటి తోటలక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌ఏడు వేలిస్తాం ఎడ్డి పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఏడు వేలక్కర్లేదు ఎడ్డి పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌ఎడ్డి పిల్లతో పాటు ఎద్దూల బండి ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఎడ్డి పిల్ల అక్కర్లేదు ఎడ్ల బండి అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌ఎనిమిది వేలిస్తాం ఎర్ర పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఎనిమిది వేలక్కర్లేదు ఎర్ర పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

ఎర్ర పిల్లతో పాటు ఇత్తడి గిన్నెలు ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌ఎర్ర పిల్ల అక్కర్లేదు ఇత్తడి గిన్నెలు అక్కర్లేదు
రామండి మామయ్య గారు విడిదిలోనికి

◌తొమ్మిది వేలిస్తాం తెల్ల పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌తొమ్మిది వేలక్కర్లేదు తెల్ల పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

BHARAT lyrics

◌తెల్ల పిల్లతో పాటు తొక్కూడు బండి ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌తెల్ల పిల్ల అక్కర్లేదు తొక్కుడు బండి అక్కర్లేదు
రామండి మామ గారు విడిదిలోనికి

◌పది వేలిస్తాం పొట్టి పిల్లనిస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
◌పది వేలక్కర్లేదు పొట్టి పిల్ల అక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

◌పొట్టి పిల్లతో పాటు పట్టే మంచాలు ఇస్తాం
రా వయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి

◌పొట్టి పిల్ల అక్కర్లేదు పట్టే మంచాలక్కర్లేదు
రామండి మావయ్య గారు విడిదిలోనికి

ఇక ◌లక్ష కోట్లిస్తాం మా పిల్లనిస్తాం
రావయ్యా పెళ్లి కొడుకా విడిదిలోనికి
ఓ ◌లక్ష కోట్లక్కర్లేదు మీ పిల్లనిస్తే చాలు
వస్తామండి మావయ్య గారు విడిదిలోనికి
మేం వస్తామండి మావయ్య గారు విడిదిలోనికి
మేం వస్తామండి మావయ్య గారు విడిదిలోనికి

*More Lyrics from [Leaf Music India]*

BHARAT
lyrics